# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

-బ్లాక్ స్పాట్లలో భద్రతా పనులు పూర్తి చేయాలి -రోడ్డు భద్రతా చర్యలపై కలెక్టర్ సమీక్ష




2 లో

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 25 | జూలై | 2026
పేజీలు : 8

# సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం



-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
-కొత్త బొగ్గు బ్లాకుల సాధనకు సమగ్ర కార్యాచరణ
-భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, మణుగూరు ప్రకాశ్ ఖని ఓపెన్‌కాస్ట్ గని సందర్శన
- డిఏవి పాఠశాల ప్రారంభం



**ప్రజాపక్షం/మణుగూరు :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించి విద్యుత్ ఉత్పత్తి కార్యకలాపాలను పరిశీలించిన అనంతరం, మణుగూరు ప్రకాశ్ ఖని (పీకే ఓసీ) ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనిని క్షేత్రస్థాయిలో సందర్శించి గని పనితీరు, బొగ్గు ఉత్పత్తి,

మిగతా 2లో..

# సైద్ధాంతిక పునాదితోనే కార్యాచరణ




-హక్కులు, సంక్షేమం కోసం ఆందోళన తప్పదు
-సిపిఐ శిక్షణా తరగతుల్లో బాగం

**ప్రజాపక్షం/కామేపల్లి :** సైద్ధాంతిక పునాదుల మీద కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఈ దేశంలో వర్గ పునాది కలిగి ప్రజాసంక్షేమం, హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. కామేపల్లి, కారేపల్లి మండలాల సిపిఐ సభ్యుల శిక్షణా తరగతులు శుక్రవారం మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో జరిగాయి. శిక్షణా తరగతులు ప్రారంభించిన హేమంతరావు మాట్లాడుతూ పార్టీ సభ్యులు నిరంతరం రాజకీయ, సామాజిక పరిస్థితులను అధ్యయనం చేయాలన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలను చేపట్టాలన్నారు. పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారన్నారు. ఇదే సమయంలో దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను హరించివేస్తున్నారని ఆయన



తెలిపారు. వ్యవసాయమే ప్రధానం గల మన దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతుందన్నారు. ప్రతి ఏడాది లక్షలాది మంది వ్యవసాయ రంగాన్ని వదిలి ప్రత్యామ్నాయ మార్గాల వైపు వెళ్తున్నారని తెలిపారు. రానున్న కాలం మరింత గడ్డుకాలం కానుందని ఆయన తెలిపారు. విదేశాలు ముఖ్యంగా అమెరికా నుంచి సుంకం లేకుండా వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకునేందుకు మోడీ సర్కార్ ఒప్పందం కుదుర్చుకుందని దీనితో దేశీయ

మిగతా 2లో..

# విద్యా సంస్థల బంద్ సంపూర్ణం

## -పార్లమెంట్ ముట్టడిని అడ్డుకోవడం అప్రజాస్వామికం




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** దేశ రాజధానిలో విద్యార్థులు, మేధావులు, ప్రజాతంత్ర వాదులు, సోషలిస్టులు ప్రజాస్వామ్యంగా శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు లాఠీచార్జ్ చేయడం సరి కాదని వామపక్ష, విద్యార్థి, యువజన

మిగతా 2లో..

-కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
-విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మంలో ప్రదర్శన

## - విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం సరికాదు




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర సింగ్ ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్

మిగతా 2లో..

కేంద్ర విద్యాశాఖా మంత్రి రాజీనామా చేయాలి
- ధర్మేంద్ర ప్రధాన్ దిష్టి బొమ్మ దహనం
- వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

# సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం



**(మొదటిపేజీ తరువాయి)** నాణ్యత, సంస్థ భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, ఇల్లందు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఎస్‌సీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఐఏఎస్, టీఎస్‌జెన్‌కో ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, ఐఏఎస్, ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్) గౌతమ్ పొట్రూ తదితరులు పాల్గొన్నారు. ముందుగా భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, బొగ్గు వినియోగం, యంత్రాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, నిర్వహణ వ్యవస్థలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెంట్రల్ కంట్రోల్ యూనిట్‌ను సందర్శించి విద్యుత్ ఉత్పత్తి, నియంత్రణ వ్యవస్థల పనితీరును పరిశీలించారు. ప్లాంట్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు చేపడుతున్న చర్యలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, నిర్వహణలో అనుసరిస్తున్న విధానాలపై అధికారులతో చర్చించారు. అనంతరం భద్రాద్రి పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డి.ఎ.వి. పాఠశాలను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే దిశగా చేపట్టిన చర్యలను అభినందించారు.తదనంతరం మణుగూరు ప్రకాశ్ ఖని (పీకే ఓసీ) ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనిని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి గనిలో జరుగుతున్న తవ్వకాల ప్రక్రియ, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, యంత్రాల పనితీరు, భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 1976లో ప్రారంభమైన ఈ గని చరిత్ర, ఇప్పటివరకు జరిగిన బొగ్గు ఉత్పత్తి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న బొగ్గు నిల్వలు, గని జీవితకాలం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గనిలోకి వెళ్లిన ఉప ముఖ్యమంత్రి బొగ్గును స్వయంగా చేతిలోకి తీసుకుని దాని నాణ్యతను పరిశీలించారు. రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముకలాంటి సంస్థ అని పేర్కొంటూ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు నిల్వల పెంపు, ఉత్పత్తి విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోయే రోజుల్లో కొత్త బొగ్గు గనుల కేటాయింపునకు సంబంధించి నిర్వహించే వేలం ప్రక్రియలో సింగరేణి సంస్థ చురుగ్గా పాల్గొని కొత్త బొగ్గు బ్లాకులను సొంతం చేసుకునేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. పోటీ ప్రపంచంలో సింగరేణి తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ దేశంలోనే అగ్రగామి బొగ్గు సంస్థగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించడంతో సంస్థ వ్యాప్తంగా అధికారులు, ఉద్యోగులు, కార్మికుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. అదేవిధంగా, సంస్థ భవిష్యత్ ఉత్పత్తి అవసరాలు, దీర్ఘకాలిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యుత్ రంగ అవసరాలను తీర్చడంలో, పారిశ్రామికాభివృద్ధికి ఊతమివ్వడంలో, వేలాది మంది కార్మికుల జీవనోపాధికి భరోసా కల్పించడంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధి, విస్తరణ, కొత్త బొగ్గు బ్లాకుల సాధన, ఉద్యోగుల సంక్షేమం, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు వంటి అన్ని అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. సింగరేణి భవిష్యత్ ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం చేపడుతుందని అధికారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి, టీఎస్‌జెన్‌కో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ప్రజాపక్షం/గుండాల :** నీట్ అవకతవకలు, విద్యార్థులపై లాఠీచార్జికి బాధ్యతవహిస్తూ కేంద్రవిద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రదాన్ రాజీనామచేయాలని కోరుతూ శుక్రవారం ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎన్ఎస్‌యూఐ, పివైఎల్ ఆద్వర్యంలో విద్యార్థులతో కూడి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి మండల విద్యసంస్తలను బందును నిర్వహించారు. విద్యార్ధి సంఘ నాయకులు ఎస్కే షాహెద్, ప్రేమ్, పర్శిక రవి, బొబ్బిలి పవన్, మంగయ్యలు డిల్లిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లఠిచార్జి చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్యగా అభివర్ణించారు. నీట్ వ్యవహారంలో జరిగిన వైఫల్యా



లకు పూర్తి బాధ్యతకేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వహించి రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాసీర్, యశ్వంత్, రాహుల్, కుమార్ ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సైద్ధాంతిక పునాదితోనే కార్యాచరణ

**(మొదటిపేజీ తరువాయి)** వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించదని హేమంతరావు తెలిపారు. దీనితో రైతాంగం రోడ్డెక్కక తప్పదని భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సంసిద్ధులను చేయాలన్నారు. హక్కులు హరించడంలో ముందు వరుసలో ఉన్న మోడీ ప్రభుత్వం ఉపాధి, ఉద్యోగ కల్పనలో ఘోరంగా విఫలమైందన్నారు. గ్రామీణ పేదల ఉపాధి కోసం తీసుకు వచ్చిన జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబి జీ రాంజీ పథకాన్ని తీసుకు వచ్చిందని హేమంత రావు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని పంటల బీమా అమలు చేయలేదని రుణ మాఫీ పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదన్నారు. మహిళలు, యువతకు ఇచ్చిన హామీలను సైతం నెరవేర్చలేదన్నారు. హామీల అమలు కోసం పోరాటాలు తప్పవని ఆయన తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో ప్రస్తుత రాజకీయాలు సిపిఐ కర్తవ్యాలు అనే అంశాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ , భారత జాతీయోద్యం కమ్యూనిస్టు పాత్ర అనే అంశాన్ని జమ్ముల జితేందర్‌రెడ్డి, కులం, మతం వర్గ పోరాటం అనే అంశాన్ని శింగు నర్సింహారావు బోధించారు. యర్రాబాబు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన ఈ శిక్షణా తరగతుల్లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, కామేపల్లి, కారేపల్లి మండల కార్యదర్శులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పాపినేని సత్యనారాయణ, సిపిఐ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్‌లు హన్మంతరావు, కోటమ్మ, సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజతోకలిసి పోలీస్, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో రోడ్డు భద్రత చర్యలపై సమీక్షించారు. తొలుత గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు నివేదికపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో చేపట్టిన అన్ని భద్రత పనులు అత్యంత త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారులపై చేపట్టాల్సిన పనులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పూర్తి చేయాలన్నారు. పోలీస్ శాఖ సమర్పించిన గణాంకాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించి సరిదిద్దే చర్యలు చేపట్టినప్పటికీ ఇప్పటికీ ప్రతి రోజు ఒకరు ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. ప్రాణాంతక ప్రమాదాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. వేగ నియంత్రణ కోసం ప్రతి చోట స్పీడ్ బ్రేకర్లకే పరిమితం కాకుండా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో జిగ్‌జాగ్ ట్రాఫిక్ మూమెంట్ వంటి ప్రత్యామ్నాయ చర్యలు పరిశీలించాలన్నారు. హోటళ్లు, దాబాల వద్ద ట్రక్కులు రోడ్లపైనే పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. అలాంటి వాటిని గుర్తించి ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పదే పదే ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్‌లను రద్దు చేయాలన్నారు. ఖమ్మం, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి వ్యాపారాలకు రెడ్ జోన్ ప్రాంతాలను స్పష్టంగా గుర్తించి ఆ ప్రాంతాల్లో వ్యాపారాలకు అనుమతించరాదన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు దేశ వ్యాప్తంగా అమలులో ఉన్న 1.50 లక్షల క్యాష్‌లెస్ అత్యవసర వైద్య చికిత్స సదుపాయంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్‌వో సిహెచ్ రామ్మూర్తి, నేషనల్ హైవే పిడి దివ్య, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రామారావు, ఐఆర్‌ఏడి డిఆర్‌ఎంఎస్ హరిబాబు, పోలీస్, రోడ్లు భవనాల శాఖాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ సంపూర్ణం

**(మొదటిపేజీ తరువాయి)**

సంఘాల నాయకులు తెలిపారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. శుక్రవారం దేశ వ్యాప్త వామపక్ష, విద్యార్థి సంఘాల బంద్ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ సంపూర్ణమైంది. ఈ సందర్బంగా పెవిలియన్ మైదానం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ సెంటర్ వద్ద జరిగిన సభలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వంగూరి వెంకటేష్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి గోకినేపల్లి మస్తాన్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు రాకేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, డివైఎఫ్ జిల్లా కార్యదర్శి మధు లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ అసమర్థతతోనే రెండవ సారి నీట్ పేపర్ లీకైందని విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు.నీట్ పరీక్షకు సంబంధించి నిర్లక్ష్యం, అవినీతి, కోచింగ్ మాఫియా, అధికార యంత్రాంగం కుమ్మక్కు కారణంగానే పేపర్ లీకై విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. వెంటనే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పారదర్శకత, డిజిటల్ ఇండియా, అమృత కాలమంటూ గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించలేకపోతుందన్నారు. విద్యార్థుల పక్షాన పోరాడుతున్న సోనమ్




వాంగ్‌చుక్‌ను అరెస్టు చేసి ఆసుపత్రికి తరలించడం దుర్మార్గమైన చర్య అన్నారు. విద్యార్థులు ప్రజాస్వామ్య వాతావరణంలో పార్లమెంటు ముట్టడికి వెళ్తున్న సందర్బంగా పోలీసులు లాఠీచార్జ్ దమన కాండను ప్రదర్శించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు.ఈ ప్రదర్శనకు సిపిఎ నాయకులు రవి మారుత్, ఐవి రమణారావు, విజయ్ లు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మద్దోజు శ్రవణ్ కుమార్, భరత్, నాగరాజు, నాగులమీరా, మనోజ్, సాయి, రాజు, భాను, త్రినాథ్, లోకేష్, లక్ష్మ ణ్, వినయ్, సురేష్, సిద్దు, వెంకటేష్, గాంధీ, శ్రీకాంత్, ఈశ్వరి, నర్సింహ పాల్గొన్నారు.

**(మొదటిపేజీ తరువాయి)**

విజయవంతమైంది. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు సెలువు ప్రకటించి మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా అమర వీరుల స్థూపం వద్ద కేంద్ర విద్యాశాఖా మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అజిత్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి గణేష్, పిడిఎస్‌యు జిల్లా నాయకులు అరుణ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుతోందన్నారు. మోడి పాలనలో ఇప్పటి వరకు మూడు సార్లు నీట్ పేపర్ లీక్ అయిందని దేశ చరిత్రలో ఇదే ప్రథమం అన్నారు. ఈ పేపర్ లీకేజీ వ్యవహారం మొత్తంలో బిజిపికి అనుసంధానంగా ఉన్నవారే అన్నారు. 22.74 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాశారని, ఇప్పుడు వారి భవిష్యత్ అంధకారంలో పడిందన్నారు. పేపర్ లీక్ వల్ల 27 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి లాఠీఛార్జీ చేయించిందని, ఒక విద్యార్థిని ప్రాణాలు కోల్పోయిందని అన్నారు. దేశభవిష్యత్‌ను తీర్చిదిద్దే విధ్యార్థులు దేశరాజధాని పురవీధుల్లో నిరసనలు తెలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి బిజేపి ప్రభుత్వమే పూర్తి నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలో కోల్పోయిన విద్యార్థుల కుటుంబానికి రూ.1కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే బిజేపి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు విజయ్,జీవన్ ప్రేమ్ వినయ్ ప్రవీణ్ మాణిక్యాల వినయ్ గుండాల సుజన్ సాయి సంతోష్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బిఆర్‌ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు బిఆర్‌ఎస్ నాయకులు మమత ఆసుపత్రి నందు కేటిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.15వ డివిజన్ పుట్టకోట పాఠశాల నందు 200 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. గాయత్రి మానసిక వికలాంగుల సదన్ నందు కేక్ కట్ చేసి పిల్లలకు అన్నప్రసాదం అందజేశారు. కేటిఆర్ జన్మదిన సందర్భంగా ఖమ్మం నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం కేటిఆర్ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉండే నాయకుడు కేటిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎఎంసి మాజీ ఛైర్మన్ ఆర్‌జెసి కృష్ణ, పగడాల నాగరాజు, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఆంధ్రాబ్యాంక్ సొసైటీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, కర్నాటి కృష్ణ, మగ్బూల్, నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు, శీలంశెట్టి వీరభద్రం, బిక్కసాని ప్రశాంత లక్ష్మి , దేవభక్తిని కిషోర్, మాటేటి కిరణ్, గొల్లపూడి రాంప్రసాద్, తొట్టి కొమరయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కేటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేటిఆర్ జన్మదిన సందర్భగా ఎంఎల్‌సి తాతా మధుసూదన్ ఆదేశాల మేరకు పుట్టిన రోజు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ బానోత్ చంద్రావతి, బెల్లం వేణు, ఉప్పల వెంకటరమణ, బాషబోయిన వీరన్న, లక్ష్మారెడ్డి, బిచ్చాల తిరుమలరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్ణయాలపై పునఃసమీక్ష చేయాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** కార్పొరేట్ మెడికల్ బోర్డు ప్రక్రియలో జరిగిన లోపాలను సరిదిద్దాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు శుక్రవారం జేవీఆర్ ఓసీ కార్యాలయంలో యాజమాన్యానికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డు ప్రక్రియలో అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరిశీలించకుండా ఫలితాలు ప్రకటించడం వల్ల నిజంగా విధులు నిర్వహించే సామర్థ్యం కోల్పోయిన కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు.దశాబ్దాలుగా భూగర్భ, ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న కార్మికులు కీళ్ల నొప్పులు, వెన్నెముక సమస్యలు, శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల సంబంధిత అనారోగ్యాలతో బాధపడుతున్నప్పటికీ, వాటిని పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకోకుండా మెడికల్ బోర్డు నిర్వహించారని విమర్శించారు. దీంతో ఇన్వాలిడేషన్‌కు అర్హులైన పలువురు కార్మికులు నష్టపోయారని పేర్కొన్నారు. జూలై 17, 18 తేదీల్లో నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డు ఫలితాలను పూర్తిగా పునఃసమీక్ష చేసి, అర్హులైన కార్మికులను అన్‌ఫిట్‌గా ప్రకటించాలని, వారి వారసులకు ఉద్యోగావకాశాలు కల్పించి కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు దారా భీమయ్య, పిట్ కార్యదర్శి ఉపేంద్రచారి, నాయకులు రాంబాబు, భారోత్ శ్రీనివాస్, బుగ్గ సుధాకర్, బాలసుబ్రహ్మణ్యం, క్రాంతి, తిరుపతి, షమంత్, అప్జల్, బొంతు శ్రీనివాస్, అశోక్, వీరభద్రు, నరేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విధానాలను నిరసిస్తూ ఎన్‌ఎస్‌యుఐ ర్యాలీ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యార్థుల పట్ల బిజెపి అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఎన్‌ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఎన్‌ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ పెద్దల దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ అర్బన్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కష్టపడి చదివి తీరా ప్రవేశ పరీక్షలు రాస్తే పేపర్ లీకులు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వంలో ఇప్పటికీ 151 సార్లు పేపర్ లీకులు జరిగాయన్నారు. విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యుఐ నగర అధ్యక్షులు పేరం యశ్వంత్, నాయకులు ఈశ్వర్, నవదీప్, శేఖర్, చంద్రమౌళి, సాహేల జావిద్, కొట్టె రాజశేఖర్, కోసూరి ప్రసాద్, బానాల లక్ష్మ ణ్, నరాల నరేష్, కోనేటి నారాయణ, బొమ్మ ఉదయ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం/చింతకాని :** అనారోగ్య సమస్యలతో మనస్థాపానికి గురై బావిలో దూకి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చింతకాని మండల కేంద్రంలో చోటుచేసుకుంది. చింతకాని గ్రామానికి చెందిన తొర్లికొండ ఉపేందర్(22) అనారోగ్య సమస్యలతో భాదపడుతున్నాడు. జీవితంపై విరక్తి చెంది నల్లచెరువు సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బావి నుంచి శవాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆశ్రమంలో కేటిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా బిఆర్‌ఎస్ రఘునాథపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో మధర్ థెరిసా అనాథ ఆశ్రమంలో వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేటిఆర్ జన్మదిన సందర్భంగా ఆశ్రమంలో చిన్నారులు, వృద్ధుల మధ్య జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పండ్లు, బిస్కెట్లు, కొబ్బరినూనె చిన్నారులు, వృద్ధులకు పంపిణీ చేశారు. కేటిఆర్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు అజ్మీర వీరునాయక్, కొంటెముక్కుల వెంకటేశ్వర్లు, పిన్ని కోటేశ్వరరావు, మెంటెం రామారావు, మాధంశెట్టి హరిప్రసాద్, ఆత్మ మాజీ ఛైర్మన్ భూక్యా లక్ష్మ ణ్ నాయక్, చెరుకూరి ప్రదీప్, తేజావత్ శంకర్, పెంట్యా నాయక్, సుందర్ సూర్యం, బానోత్ సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని సత్తుపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు సేవా కార్యక్రమాలను నిరాడంబరంగా శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని కిరాణా మర్చంట్స్ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని పరిశీలించిన సండ్ర వెంకట వీరయ్య, రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బెల్లంకొండ రాము, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రఫీ, మల్లూరు అంకమరాజు, దొడ్డా శంకర్ రావు, చాంద్ పాషా, ధనుంజయ్, పర్వతనేని వేణు, కాల్నేని వెంకటేశ్వరరావు, తుంబూరు దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** భారత రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కెటిఆర్) జన్మదినాన్ని వైరాలో బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, 11వ వార్డు కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, వల్లాపురం ఉప సర్పంచ్ వేల్పుల నారాయణ, లాల్‌మహ్మద్, మిట్టపల్లి సత్యంబాబు, తిరుపతి శ్రీను, మిట్టపల్లి కిరణ్‌కుమార్, మరికంటి శివ, కొల్లా రాంబాబు, నూకల ప్రసాద్, ఏదునూరు శ్రీనివాసరావు, వేముల శివ, కందుల ఓంకార్, బొడ్డు రామకృష్ణ, సింగవరపు నరేష్, అనంత వెంకటేశ్వర్లు, మదుపల్లి కృష్ణ, మాచర్ల శంకర్, వీరన్న, అప్పారావు, సోమవరం వల్లెపు రాము, ముదిగొండ్ల పుల్లయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 90 శాతం 'సర్' పూర్తి



**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండలంలో జూన్ 24న ప్రారంభమైన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం కొద్దిరోజులు మాత్రమే ఉందని ఓటర్లు తీసుకున్న ఎన్యూ మరేషన్ దరఖాస్తులను వెంటనే బియల్ ఓ లకు అందించాలని తహశీల్దార్ వీరభద్ర నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 43 745 ఓటర్లు ఉండగా వీరందరికీ ఎన్యుమరేషన్ దరఖాస్తులను బిఎల్వోలు రాజకీయ పార్టీలకు సంబంధించిన బిఎల్ఏలు అందించారని ఇప్పటికే 39 644 దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. మండలంలోని 33 పంచాయతీలోని నియమించిన బిఎల్వోలు, బిఎల్ఏలు, సర్పంచులు, రాజకీయ పార్టీల నాయకులు స్పందించి మిగిలిన ఎన్యూమరేషన్ దరఖాస్తులను అధికారులకు అందించేలా సంబంధిత గ్రామాల్లో మిగిలిన ఓ టర్లకు సమాచారం అందించి అట్టి దరఖాస్తు ఫారాలను బిఎల్ఓ లకు చేరేలా అందరూ సహకరించి తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ వీరభద్ర నాయక్ సూచించారు

## కామాక్షి సిల్క్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో బోసెట్టి రవికుమార్, తారక రామలక్ష్మి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కామాక్షి సిల్క్స్ షోరూమ్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా. మట్టా దయానంద్ విజయ్‌కుమార్ దంపతులు శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రవికుమార్‌తారక రామలక్ష్మి దంపతులు ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో సత్కరించి, నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి మాట్లాడుతూ, కామాక్షి సిల్క్స్ వినియోగదారుల ఆదరణ పొందుతూ వ్యాపారంలో దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. నాణ్యమైన సేవలు అందిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రిహానా కమల్ పాషా, వైస్ చైర్‌పర్సన్ బొంతు సుమలత, వార్డు కౌన్సిలర్ తోట సుశీల రాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం



**ప్రజాపక్షం/చింతకాని :** విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునివ్వడంతో చింతకాని మండల వ్యాప్తంగా విద్యాసంస్థలు మూతపడ్డాయి. నీట్ ప్రశ్నాపత్రం లీక్, ఢిల్లీ విద్యార్థులపై అమానుషంగా లాఠీచార్జి చేయడం, విద్యా వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ విద్యార్థి సం ఘాలు శుక్రవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన బం ద్ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బోళ్ల భాను, నాయకులు అనిల్, నారపోగు నాగార్జున, మాజీ నాయకులు బలగాని విజయ్, బోళ్ల గోపి, పొన్నం భరత్ పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్)జన్మదిన వేడుకలను శుక్రవారం ఏన్కూరులో ఘనంగా నిర్వహించారు. వైరా బీఆర్ఎస్ నాయకురాలు బానోతు మంజుల లక్ష్మి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బీసీ హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా కేటీఆర్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, బీఆర్ఎస్ పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాలకు విశేష సంక్షేమం అందిందని నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కొంటూ సాంబయ్య, ఇంజం దేవదాస్, అజ్మీర రైలు, చీటీ కోటేశ్వరరావు, ఈశ్వర్ నాయక్, బుల్లయ్య, దావీదు, చిట్టిమోతుల నరసింహారావు, కృష్ణ, పుల్లయ్య పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కూసుమంచి:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్)50వ జన్మదిన వేడుకలను కూసుమంచి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చుతూ సంబరాలు నిర్వహించి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు మల్లిడి వెంకటేశ్వరరావు, జరుపుల బాలాజీనాయక్, కాసాని సైదులు, మహేష్ నాయక్, కిషన్ నాయక్, బానోత్ శ్రీను నాయక్, నాగు నాయక్, కుంభం కిరణ్‌రెడ్డి, రాయబారపు రమేష్, కొవ్వూరి పాపిరెడ్డి, బుచ్చిబాబు, వీరన్న, శంకర్, గండు రామన్న, వడిత్యా రాజేష్, ప్రభాకర్‌రెడ్డి, రామ్మూర్తి, భారీ రమేష్ యాదవ్, నల్లగాటి నాగయ్య, మక్కపల్లి రామకృష్ణ, ఆడేపు సతీష్, ఉదయ్, దామల్ల ఉపేందర్, ఆడేపు వెంకటేష్, సైదులు, రవి, జానయ్య, ఓర్సు వెంకన్న, సైదిబాద్, అనిల్‌కుమార్, పార్టీ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, కేటీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఇల్లందు:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్)50వ జన్మదిన వేడుకలను మాజీ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఇల్లందులో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి చౌరస్తా నుంచి మహబూబాబాద్ శివారులోని ఆంజనేయస్వామి ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, కేటీఆర్ ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తెలంగాణ తల్లి చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇల్లందు, ఇల్లందు మండలం, గార్ల బయ్యారం, కామేపల్లి ప్రాంతాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/గుండాల :** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టి కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్ జన్మదిన వేడుకలను పార్టి మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టి సీనియర్ నాయకులు గడ్డం వీరన్న మాట్లాడుతూ మాజి శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాలమేరకు జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టి ముఖ్యనాయకులు కార్యకర్తలు డా.రాము, సయ్యద్ అజ్జు, జాడి ప్రభాకర్, తాటి పాపరావు, సుదాకర్, బి సతీష్, బి శ్రీను, సతీష్, జి రమేష్, కిరన్, కాలు, రాంబాబు, క్రిష్ణ, వీరు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో ఘోర రోడ్డు ప్రమాదం

### -ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ, యువకుడు మృతి



**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు పట్టణంలో శుభాష్‌నగర్ కరెంట్ ఆఫీస్, రామాలయం సమీపంలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఇల్లందు నంబర్ 2 బస్తీకి చెందిన మంగ నరేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు గతంలో కళాసి బస్తీలో నివాసం ఉండేవాడని స్థానికులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాల్వను మింగి..కట్టను కూల్చి..!

- మంగళగూడెంలో చెరువుపై కబ్జాదారుల కన్ను
- పాండవులకుంట ఉనికికే ముప్పుగా చర్యలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు
- బ్లాస్టింగ్‌తో చుట్టు పక్కల ప్రజల బెంబేలు







**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలం మంగళగూడెం గ్రామంలోని పాండవులకుంట చెరువు క్రమంగా ఆక్రమణ కోరల్లో చిక్కుకుంటుందా? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఊ రుకు నీరిచ్చే కాల్వను ఆక్రమిస్తూ, చెరువు కట్టను సైతం తొలగిస్తుండ టం విస్తు గొలుపుతోంది. ఆక్రమణలో భాగంగా చెరువు పరిసర ప్రాం తాల్లో భారీ బండరాళ్లను బ్లాస్టింగ్ ద్వారా తొలగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. బ్లాస్టింగ్ కారణంగా పెద్ద శబ్ధాలు వినిపిస్తూ సమీపంలోని ఇళ్లలో ప్రకంపనలు ఏర్పడుతున్నాయని, చిన్నారులు, మహిళలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తునానరు. అలాగే దశాబ్దాలుగా రైతులకు సాగునీటి ఆధారంగా ఉన్న ఈ చెరువు ఆక్రమణలతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో పాటు, భవిష్యత్తులో పూర్తిగా కనుమరుగమ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు కట్ట దెబ్బ తింటే వర్షాకాలంలో నీటి నిల్వ దెబ్బతినడమే కాకుండా పరిసర ప్రాంతాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. తక్షణమే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి చెరువు సరిహద్దులను గుర్తించి ఆక్రమణలు తొలగించాలని, పోలీసులు బ్లాస్టింగ్‌ను అడ్డుకొని భయకంపితులవుతున్న ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

**ఆక్రమణను తొలగించండి...**

పాండవుల కుంట చెరువు మొత్తం 12 ఎకరాలుగా ఉన్నట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు. అయితే ఇందులో ఇప్పటికే రెండెకరాల వరకు ఆక్రమణకు గురయ్యిందంటున్నారు. ఇక్కడ ఎకరం రూ.50లక్షల వరకు ఉందని పేర్కొంటున్నారు. ఇప్పటికే రెండెకరాల వరకు అంటే రూ.కోటీ భూమిని చెరపట్టినట్లు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా చెరువు ఊరుకు అనుకొని ఉండటంతో వెంచర్ ఏర్పాటుకు సన్నహకాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారన్నారు. బ్లాసింగ్‌లతో ప్రజలు బెంబేలెత్తుతున్నారన్నారు.

**పనులు నిలిపివేపించాము :ఐబీ డీఈ, రాజేష్**

ఎటువంటి పనులు చేయకుండా నిలిపివేపించాము. ఈ ఘటనపై రెవెన్యూ అధికారులకు లెటర్‌రాస్తాము. అది అందిన తర్వాత సంయుక్తగా సర్వే చేసి చెరువు హద్దులు నియమిస్తాము.

# గుంతలను పట్టించుకోని అధికారులు..!

-రంగంలోకి దిగిన బిఆర్ఎస్ నాయకులు
-గుంతలకు మరమ్మతులు చేపట్టిన వైనం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని మధిర రోడ్డులో తెలంగాణ గురుకుల పాఠశాల సమీపంలో రోడ్డుపై వరుసగా ఏర్పడిన గుంతలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ తరచూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. పలుమార్లు స్థానికులు, వాహనదారులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో బిఆర్ఎస్ నాయకులు స్వయంగా ముందుకొచ్చి ట్రాక్టర్ల ద్వారా మట్టిని తెప్పించి గుంతలను పూడ్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూ మధిర రోడ్డులో గుంతల కారణంగా ప్రతిరోజు చిన్నా, పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తులు గుంతల్లో పడిపోయి తీవ్రంగా గాయపడటమే కాకుండా కాళ్లు విరిగిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని గుర్తుచేశారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలని గతంలో పలువురు నిరసనలు నిర్వహించినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, లకావత్ గిరిబాబు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, 11వ వార్డు కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, వల్లాపురం ఉప సర్పంచ్ వేల్పుల నారాయణ, లాల్‌మహ్మద్, మిట్టపల్లి సత్యంబాబు, తిరుపతి శ్రీను, మిట్టపల్లి కిరణ్‌కుమార్, మరికంటి శివ, కొల్లా రాంబాబు, నూకల ప్రసాదు, ఏదునూరు శ్రీనివాసరావు, వేముల శివ, కందుల ఓంకార్, బొడ్డు రామకృష్ణ, సింగవరపు నరేష్, అనంత వెంకటేశ్వర్లు, మడుపల్లి కృష్ణ, మాచర్ల శంకర్, వీరన్న, అప్పారావు, సోమవరం వల్లెపు రాము, ముదిగుండ్ల పుల్లయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** వామపక్ష విద్యార్థి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జూలూరుపాడుల విద్యాసంస్థల బందు విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పృధ్వి మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కి కారకులైన వారిపై అదేవిధంగా లీకేజ్ గా నైతిక బాధిత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాలని ఢిల్లీ కేంద్రంగా విద్యార్థులు జంతర్ మంతర్లో ధర్నా చేస్తుంటే విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అత్యంత దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2014 కంటే తర్వాత 89 పేపర్లు లీకేజ్ ఈ కేంద్ర ప్రభుత్వం ఏం చర్యలు తీసుకోవేదని వ్యక్తం చేశారు. తక్షణమే నీట్ పరీక్షలు నిర్వహించే ఎన్ టి ఏ ఏజెన్సీని ప్రవేట్ వ్యక్తులకు అప్పజెప్పి ఈ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వి బి ఎస్ బిల్లుతో నూతన విద్యా విధానాన్ని 2025 బిల్లును ప్రవేశ పెట్టడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం విబిఎస్ఏ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎదులాపురం గోపాలరావు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ మండల కార్యదర్శి పసుపులేటి పవన్, జిల్లా సమితి సభ్యులు అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అఖిల్, దినేష్, చరణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్ రామ్, చరణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండపై కొలువైన నమ్మకం..!

-కోరికలు తీర్చే ముదిగొండ లక్ష్మీ నరసింహుడు







**ప్రజాపక్షం/ముదిగొండ:** ఉదయం తొలి సూర్యకిరణాలు వృద్ధగిరి గుట్టను తాకగానే అక్కడి ప్రశాంతత మరో లోకంలోకి తీసుకెళ్లినట్లుంటుంది. గుట్ట చుట్టూ పచ్చని చెట్లు...మధ్య మధ్యలో భారీ రాతిబండలు...ఆ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ వినిపించే గంటానాదం...150 మెట్లు ఎక్కిన తర్వాత కనిపించే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. అందుకే ముదిగొండ ప్రజలు ఈ స్వామిని ''కొంగు బంగారం''గా భావిస్తారు. ఇక్కడికి వచ్చి మనస్ఫూర్తి గా మొక్కుకుంటే స్వామివారు కోరికలు తప్పక నెరవేరుస్తారు అనే నమ్మకం దశాబ్దాలుగా భక్తుల్లో బలంగా ఉంది. ప్రతి శనివారం, ప్రతి పర్వదినం గుట్టంతా భక్తులతో కళకళలాడుతోంది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ భక్తిశ్రద్ధలతో మెట్లు ఎక్కి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ ఆలయానికి సంబంధించిన స్థలపురా ణం కూడా ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. సుమారు రెండు వందల ఏ ళ్ల క్రితం ఓ భక్తుడి కలలో లక్ష్మీ నరసింహస్వామి ప్రత్యక్షమై, గుట్టపై స్వ యంభువుగా వెలిసినట్లు తెలిపారట. మరుసటి రోజు గ్రామస్తులు గుట్టపైకి వెళ్లి వెతకగా ఓ సొరంగంలో శంఖం, చక్రం, అభయహస్తంతో లక్ష్మీ సమేతంగా స్వామివారు దర్శనమిచ్చారని చెబుతారు. అప్పటి నుంచి అక్కడే చిన్న ఆలయం నిర్మించి పూజలు ప్రారంభించారు. ఆ రో జుల్లో ఈ ప్రాంతమంతా దట్టమైన అడవి, పులులు, ఇతర క్రూరమృగాలు సంచరించేవి. అందుకే శనివారం మాత్రమే భక్తులు గుట్టపైకి వెళ్లి నైవేద్యం సమర్పించేవారిని పెద్దలు చెబుతారు. కాలం మారింది..అడవులు తగ్గాయి...కానీ స్వామిపై భక్తుల విశ్వాసం మాత్రం మరింత బలపడింది. నేడు ప్రతి రోజూ ధూపదీప నైవేద్యాలు, పర్వదినాల్లో విశేష పూజలు జరుగుతున్నాయి. వైశాఖ పౌర్ణమి సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాలు, తిరుకళ్యాణం వేలాది మంది భక్తులను ఆకర్షిస్తాయి. ఈ గు ట్ట కేవలం ఆధ్యాత్మికతకే కాదు, చరిత్రకూ సా క్ష్యం గా నిలుస్తోంది. ముదిగొండను రాజధానిగా చే సుకున్న చాళిక్యుల అడుగుజాడలు, అనంతరం కాకతీయుల పాలనకు సంబంధించిన ఆనవాళ్లు ఈ ప్రాం తంలో కనిపిస్తాయి. సమీపంలోని చెన్నకేశవస్వామి ఆలయం, శిలాశాసనాలు ఆ వైభవాన్ని గుర్తుచేస్తుంటాయి. యుద్ధకాలంలో రాజులు ఈ గుట్టపైనే ఉండి, కిందనున్న చెరువును కోనేరుగా ఉపయోగించి స్వామివారికి పూజలు చేసేవారని స్థానిక స్థలపురాణం వివరిస్తుంది. ఆలయానికి 40 ఎకరాల మాన్యభూమి ఉన్నప్పటికీ, కొంత భూమి అన్యాక్రాంతమైందని స్థానికులు చెబుతున్నారు. ఆలయాన్ని మరింత అభివద్ధి చేసి, చారిత్రక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు, పర్యాటకులు మరింతగా తరలివచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా కొలువై..భక్తుల విశ్వాస్వాన్ని నిలబెట్టుకుంటూ... చరిత్రను తనలో దాచుకొని...ప్రతి అడుగులోనూ ఆధ్యాత్మిక అనుభూతిని పంచుతున్న ముదిగొండ వృద్ధగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం నేటికీ భక్తుల కొంగు బంగారంగా వెలుగొందుతోంది.

# ఎస్ఐఆర్ సవరణలో బిఎల్ఓలు ఎక్కడ..?



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో బూత్ లెవల్ అధికారులు(బిఎల్ఓ)లు విధులను సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంది. బిఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధ్రువీకరించుకోవడం వారికి అవసరమైన ఫారాలను పూర్తి చేయడం వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేయడం బిఎల్ఓల ప్రధాన బాధ్యత. కాని ఎర్రుపాలెం మండలంలోని కొన్ని గ్రామాల్లో బిఎల్ఓలు ఇంటింటికి ఎన్విరాన్మెంట్ ఫారాలు మాత్రం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శ ఉంది. వారు ఇచ్చిన ఫారాలు తర్వాత ఇంటింటికి వచ్చి ఫారాలు పూర్తి చేయడం లేదని, అసలు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బయటకు రాకుండా ప్రజలకు అందుబాటులో లేకుండా కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. వారు ఇచ్చిన ఫారాలు ఎలా నింపాలి, ఏఏ పత్రాలు జత చేయాలి, ఎప్పుడు ఇవ్వాలి అనే అంశాలపై సామన్య ప్రజలకు సరైన అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో వృద్ధులు, దివ్యాంగులు, నిరక్ష్యరాసులు గ్రామపంచాయతీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాల్సిన బాధ్యత కొందరు బిఎల్ఓలు పూర్తిస్థాయిలో నిర్వహించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నూరుశాతం పూర్తయ్యేందుకు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ నెల 30 గడువు తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ప్రతి బిఎల్ఓ పరిధిలో ఇంకా మిగిలిపోయిన ఫారాలను పూర్తి చేసేలా ప్రతి బిఎల్ఓ తన పరిధిలోని ఓటర్లను స్వయంగా కలిసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా అర్హులైన ఒక్క ఓటు కూడా జాబితా నుండి తప్పిపోకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఓటర్లు కోరుతున్నారు.

## అధ్వానంగా ఏన్కూరు-తిమ్మారావుపేట రహదారి

-గుంతలతో నిత్యం నరకయాతన
-స్పందించని ఆర్అండ్‌బీ అధికారులు





**ప్రజాపక్షం/ఏన్కూరు:** ఏన్కూరు, తిమ్మారావుపేట ప్రధాన రహదారి గుంతలతో అధ్వానంగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ముఖ్యంగా తూతకలింగన్నపేట, బురద రాఘవాపురం గ్రామాల మధ్య భారీ గుంతలు ఏర్పడటంతో రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. ఈ మార్గం మీదుగా ఖమ్మం, ఇల్లందు వైపు నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తుండగా, గుంతల కారణంగా తరచూ చిన్నపాటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తూతకలింగన్న పేట చెరువు అలుగుపై నాలుగు నెలల క్రింత నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువైపులా తారు వేయాల్సి ఉండగా, కేవలం కంకర వేసి వదిలేయడంతో వాహనాలు వెళ్లే సమయంలో రాళ్లు ఎగిరి ప్రయాణికులకు తగులుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి గుంతలను పూడ్చి, రహదారిని పూర్తి స్థాయిలో మరమ్మతు చేసి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు, మండల ప్రజలు కోరుతున్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం




**ప్రజాపక్షం/అశ్వాపురం:** నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా తెలంగాణలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఈనపల్లి పవన్ సాయి తెలిపారు. పేపర్ లీకేజీపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడే పారదర్శక పరీక్షా విధానం అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి నాగేంద్రబాబు, మండల నాయకులు ఈనపల్లి గణేష్, ఉపేందర్, నిఖిల్, గజినీ, కార్తీక్, సంజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/అశ్వాపురం :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్)50వ జన్మదిన వేడుకలను అశ్వాపురం మండలంలో సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి, కొల్లు మల్లారెడ్డి, ఈదర సత్యనారాయణ, దైదా నారాయణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, చిలక వెంకటరమయ్య, నాయకులు గద్దల రామకృష్ణ. సర్పంచులు మల్లయ్య, రామారావు, రామకృష్ణ, సమయ్య, ఉప సర్పంచులు రాజేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు రైతులు సాధించాలని భారతీయ వరి పరిశోధన సంస్థ పరిశోధన సహచరుడు డాక్టర్ ఎస్ కవిరాజు అన్నారు. శుక్రవారం గానుగపాడు సహకార సంఘం కార్యాలయంలో ఎఫ్‌పీఓ అరుంధతి ఆధ్వర్యంలో రైతులకు మట్టి పరీక్షలు, నేరుగా వరి విత్తే విధానం(డీఎస్ఆర్)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మట్టి పరీక్షల అవసరం, నేలలోని పోషకాల విశ్లేషణ, పంటకు అవసరమైన ఎరువుల సరైన వినియోగం, నేరుగా వరి విత్తే విధానం వల్ల కలిగే ప్రయోజనాలపై శాస్త్రీయ అవగాహన కల్పించారు. అనంతరం సహకార సంఘం ఛైర్మన్ చెవుల చందర్‌రావు మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించి సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం సీఈవో, సంఘం సిబ్బంది, గానుగపాడు ఎఫ్‌పీఓ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యమ నాయకుడు కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా శుక్రవారం ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులు, గర్భిణులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండల బీఆర్ఎస్ కన్వీనర్ కణితి రాముడు మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం ఐటీ రంగంలో తెలంగాణకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావులపల్లి పృథ్వీ, సొసైటీ డైరెక్టర్ కాల్వ పూర్ణయ్య, సీనియర్ నాయకులు కొత్తూరి సీతారామారావు, పార్టీ ఉపాధ్యక్షుడు తునికి కామేష్, యువ నాయకులు లంక శివ, జీలకర్ర గంగరాజు, సూర్య, మాజీ సర్పంచ్ చందు, నరసింహారావు, వాగి కిట్టు, బాలరాజు, ఎస్టీ సెల్ నాయకుడు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ఉద్యమాల రూపకర్త రావులపల్లి నాగభూషణం



**ప్రజాపక్షం/దుమ్ముగూడెం:** ఏజెన్సీ ప్రాంత ప్రజల హక్కులు, గిరిజనుల సంక్షేమం, రైతు కార్మిక ఉద్యమాల కోసం జీవితాంతం పోరాడిన సీపీఐ సీనియర్ నాయకుడు రావులపల్లి నాగభూషణం ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని సీపీఐ దుమ్ముగూడెం మండల కార్యదర్శి బొల్లోజు వేణు పిలుపునిచ్చారు. నాగభూషణం 11వ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామం నరసాపురంలో నిర్వహించిన సభలో నాయకులు మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలాన్ని గ్రామగ్రామాన చాటుతూ పేదలు, గిరిజనులు, రైతులు, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా హక్కుల సాధనలో ఆయన చూపిన మార్గాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నరసాపురం సర్పంచ్ కుంజ కనకరత్నం, ఉప సర్పంచ్ బొమ్మిడి అనిత, సీపీఐ సీనియర్ నాయకుడు రామ్‌రెడ్డి, మండల సహాయ కార్యదర్శి తాడిపూడి రమేష్, నాయకులు చంచల కృష్ణ, కంభంమెట్టు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులకోసం పోరాడిన తులిశమ్మ

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం



**ప్రజాపక్షం/కొణిజర్ల :** సమాజంలో మహిళలను చైతన్యపరుస్తూ నిరంతరం మహిళా హక్కులకోసం పోరాడిన తుళ్లూరు తులిశమ్మ మహిళల గుండెల్లో ప్రత్యేకస్థానం సొంపాదించుకున్నారని సిపిఐ జాతీయ సమితి సబ్యులు బాగం హేమంతురావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మండల పరిదిలోని తనికెళ్ల సిపిఐ కార్యాలయంలో శుక్రవారం తుళ్లూరు తులిశమ్మ 4వ వర్ధంతి కార్యక్రమం తనికెళ్ల సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ ఉద్యమంలో మహిళాసమాఖ్య నిర్మాణంలో అమరజీవి తుళ్లూరు తుళ్లూరు సత్యం సతీమణి తులిశమ్మ పాత్ర మరువలేనిదని కొనియాడారు. గతంలో చదువులేని రోజుల్లో చైతన్యంలేని గ్రామీణప్రాంతాల్లో మహిళా సమాఖ్య కార్యదర్శిగా అనేక గ్రామాలు తిరుగుతు మహిళలను చైతన్యపరుస్తు వారిని సమాజ నిర్మాణంలో భాగస్వాములు చేయుటకు మహిళల హక్కులకోసం నిరంతరం పోరాడిన నాయకురాలని కొనియాడారు. అదేవిధంగా సమితి ప్రెసిడెంటుగా గ్రామాల్లో పేదప్రజల అభివృద్ధికై ఇళ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించుటకు ప్రభుత్వ అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు పెడుతు ప్రజాప్రతినిధిగా కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని గుర్తుచేసుకున్నారు. నేటి ప్రభుత్వాలు మహిళలను ప్రచార వస్తువులుగా వాడుకుంటు చిన్నచూపుచూస్తున్నారని వాటికి వ్యతిరేకంగా తులశమ్మ ఆశయాల సాధనకు మహిళలు ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్రమోడి 14 సంవత్సరా పాలనలో యువత, విద్యార్థులు అసహనంతో రగిలిపోతున్నారని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన మహిళాబిల్లుకు కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకం కాదని డీ లిమిటేషన్ తోపాటు మహిళా బిల్లును ప్రవేశపెట్టడంతోనే వ్యతిరేకించామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సబ్యులు యర్రా బాబు, దొండపాటి రమేష్, జిల్లా నాయకులు పివి రావు, మాజీ సర్పంచ్ గడల సీతారామయ్య, వెంపటి పరుశురాములు, మండల సహాయ కార్యదర్శి స్వర్ణ రమేష్, విశ్రాంత ఉపాధ్యాయులు కొణపిర్తి విష్ణుమూర్తి, లేడిబోయిన గోపాల్‌రావు, పసుమర్తి శంకర్ రావు, సిపిఎం నాయకులు చల్లా నారాయణ, పెదమళ్ల రత్తమయ్య, తుళ్లూరు సత్యం కుమారుడు తుళ్లూరు మురళీకృష్ణ పాల్నొన్నారు.

# అడవి జంతువులను వేటాడిన ముగ్గురి అరెస్ట్



**ప్రజాపక్షం/తల్లాడ:** తల్లాడ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కల్లూరు అడవిలో అక్రమంగా కరెంట్ వైర్‌తో అడవి జంతువులను హతమార్చిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తల్లాడ రేంజి అధికారిణి ఉమా తెలిపారు. తల్లాడ ఫారెస్టు రేంజి పరిధిలోని లోకారం రిజర్వ్ ఫారెస్టు, లోకారం సౌత్ బీట్‌లో విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ షెడ్యూల్1 కింద అత్యంత రక్షణ కలిగిన ఎలుగుబంటి మృతి చెందిన స్థితిలో గుర్తించిన అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వెదురుపొదలో సుమారు 2.20కిలోల బైండింగ్ తీగ కాయిల్ స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థల పంచనామా నిర్వహించి, పశువైద్యాధికారి ద్వారా పంచనామా నిర్వహించారు. ప్రాథమిక ధర్యాప్తులో విద్యుత్ తీగలను అక్రమంగా ఉపయోగించి వేటాడటం వల్ల ఎలుగుబంటి విద్యుద్ఘాతానికి గురై మృతి చెందినట్లు నిర్ధారించి, ధర్యాప్తు చేపట్టి సంఘటనకు బాధ్యులైన ముగ్గురు నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం1972, ఇతర సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి సత్తుపల్లి న్యాయస్థానం ఎదుట హాజరు పరుస్తున్నట్లు అధికారులు, అటవీ శాఖ వన్యప్రాణుల సంరక్షణకు అత్యంత ప్రాదాన్యతిస్తుందని తెలిపారు. విద్యుత్‌లైన్ల ద్వారా వేట, విషప్రయోగం, ఉచ్చులు ఏర్పాటుచేయడం వంటి అక్రమ చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వన్యప్రాణుల రక్షణలో ప్రజలు సమకరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప అటవీ అధికారులకు సమాచారం అదించాలని కోరారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓలు పి.సురేశ్, జీ.బాలాజీ, ఎఫ్ఎస్ఓ కిశోర్‌కుమార్, ఎఫ్‌బీఓలు మహమ్మద్ అజమ్‌అలీ, బీ.భీమా, శ్రీకాంత్, సిద్ధారావు, ఎన్.రమేశ్, ఉమామహేశ్వరరావు, జేఏ షేక్ పాషా, సీఓ నాగరాజు, శ్రీనివాస్, కృష్ణ, నరసిహారావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి




**ప్రజాపక్షం/పెనుబల్లి:** వైద్య విద్య ప్రశ్నాపత్రాల లీకేజీ నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని మోడీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర చిత్రపటాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ యావత్ భారత దేశ వైద్యరంగ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే అన్నారు. ప్రశ్న పత్రాలు లీకేజీ కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని ఢిల్లీలో విద్యార్థులు చేస్తున్న శాంతియుత పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం పోలీసులతో విద్యార్థులను చితకబాది ఉద్యమాన్ని అనుచాలని ప్రయత్నించిందన్నారు. విద్యార్థులపై జరిగిన దమకాండ ను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతినే విధంగా రాజ్యాంగబద్ధ సంస్థలను జేబు సంస్థలు గా మార్చుకొని బిజెపి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, జాజిరి శ్రీనివాస్, సిఐటియు జిల్లా కోశాధికారి చలమాల విఠల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చిట్టి మోదుల కృష్ణయ్య, తడికమళ్ళ చిరంజీవి, ఖండే సత్యం, మిట్టపల్లి నాగమణి పాల్గొన్నారు

# స్మార్ట్‌కిడ్జ్‌లో బోనాల వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిభింభిస్తూ ఆషాడ మాస అమ్మవారి బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు బోనాలను ఎత్తుకుని డోలు, డప్పు వాయిద్యాలతో, పోతురాజు, అమ్మవారి వేషధారణలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం గౌరిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల వేడుక





ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ బోనాల వేడుక తెలంగాణ ప్రాంతానికి గౌరవం తీసుకువచ్చిందన్నారు. భవిష్యత్తు తరాలు ఇటువంటి సంప్రదాయాలను మరిచిపోకుండా ఉండేందుకు ఇటువంటి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలు చిన్నారులకు తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ జన్మదిన వేడుకలను నేడు వైరాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తెలిపారు. ఈ వేడుకలకు కాంగ్రేస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. వైరా రింగు రోడ్డులో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం ఇండోర్ స్టేడియం సమీపంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తెలిపారు.

# ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/చింతకాని :** బారాస రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటిఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం చింతకాని మండల వ్యాప్తంగా బారాస శ్రేణులు ఘనం గా నిర్వహించారు. చింతకాని మండల కేంద్రంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మంకెన రమేష్, మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్, సొసైటీ డైరక్టర్ నన్నక కోటయ్య, గడ్డం శ్రీను, డీవిఆర్, షబ్బీర్ ఖాన్, ఆకుల చంద్రయ్య, బండి రామారావు, చాట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.ఫోటోరైటప్24సీ

# రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సర్పంచ్ బలుసుపాటి శేషయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కోయచలక గ్రామంలో సర్పంచ్ బలుసుపాటి శేషయ్య అధ్యక్షతన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఏఈవో కార్తిక్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అధిక నీటిని వినియోగించకుండా ఆరుతడి పంటలైన అపరాలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్, కూరగాయలు సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాధంశెట్టి హన్మంతరావు, పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, వార్డు సభ్యులు, పశు వైద్యులు రామకృష్ణ, విద్యుత్ శాఖ ఎల్ఐ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ముదిగొండ:** బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కత్తిరించి 'లాంగ్ లివ్ కేటీఆర్' అంటూ నినాదాలు చేస్తూ దీర్ఘాయుష్షుతో ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, పోట్ల వెంకట ప్రసాద్, బంకా మల్లయ్య, ఎస్సీ విభాగం మాజీ మండల అధ్యక్షుడు తోట ధర్మారావు, మాజీ మైనార్టీ విభాగం చెరుకుపల్లి భిక్షం, బీసీ విభాగం మాజీ మండల అధ్యక్షుడు ఎస్.కే. ఖాజా, కోటి అనంతరాములు, మందరపు ఎర్రవెంకన్న, అమరబోయిన వీరబాబు, గుంటూరు పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మధిర:** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహఖ అధ్యక్షుడు కెటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మధిర పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జి లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక సేవలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రక్తదానం మహాదానమని పేర్కొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులు భగీరథ యత్నాలు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం పరిధిలోని పలు గ్రామాలలో రైతులు వాగులు, వంకల వద్ద ఆయిల్ ఇంజన్లతో నీటిని తోడి పంటలను రక్షించుకుంటున్నారు. మండల పరిధిలోని చిన్న కోరుకోండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, లింగాల, పుల్లయ్య బంజర తదితర గ్రామాలలో వాగులు వంకల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండటంతో పంటలను రక్షించుకునేందుకు రైతులు భగీరథయత్నాలు చేస్తున్నారు. ఏ విధంగా అయినా ఎంత ఖర్చైనా సరే వాగుల నుంచి నీరు నిల్వ ఉన్న ప్రవహిస్తున్న నీటిని ఆయిల్ ఇంజన్లతో తోడి రక్షించుకుంటున్నారు. వాగులు, వంకలను ఆధారంగా చేసుకొని పంటలను సాగుచేసుకుంటున్న రైతులు ఈ విధంగా వారం రోజులుగా నీరు తోడి రక్షించుకుంటున్నారు.

# సింగరేణి భవిష్యత్‌కు రాష్ట్ర ప్రభుత్వం అండ

**- సమిష్టి కృషితో మరింత బలోపేతం చేద్దాం**
**- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**




ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సంస్థ భవిష్యత్ కోసం ప్రభుత్వ సంపూర్ణ సహకారం అందుతుందని ఉప ముఖ్యమంత్రి మలు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి కాలరీస్, టిజిఎస్ జెన్‌కో ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడం, లాభాల బాటలో నడిపించుకోవడం పోటీ ప్రపంచంలో మరింత బలోపేతం చేయడం అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం అధికారులు ఉద్యోగులు కార్మికులు యాజమాన్య సమిష్టి బాధ్యతని భట్టి అన్నారు. తెలంగాణకు సింగరేణి ఆత్మవంటిదని, 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఈ సంస్థను కాలానుగుణంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జెన్ కో తో పాటు ఇతర విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు సరఫరా చేసే బొగ్గు ఉత్కృష్ట నాణ్యతతో ఉండాలని సూచించారు. తవ్వకాల సమయంలో బొగ్గులో మట్టి రాళ్లు ఇతర మలినాలు కలవకుండా చర్యలు తీసుకోవాలని గ్రేడ్ 4,5,6 ప్రమాణాల బొగ్గును శాస్త్రీయంగా బ్లెండింగ్ చేసి సరఫరా చేయడం ద్వారా వినియోగదారుల విశ్వాసం పెరగడంతో పాటు మార్కెట్లో సింగరేణి ప్రత్యేకత మరింత బలపడుతుందని తెలిపారు. ఇకపై సింగరేణి బోర్డు సమావేశాలు కేవలం పరిపాలనా అంశాలకు పరిమితం కాకుండా సంస్థ విస్తరణ పెట్టుబడులు సాంకేతిక ఆధునీకరణ అభివృద్ధిపై చర్చించే వ్యూహంగా మారాలని సూచించారు. కార్పొరేట్ సంస్థల మాదిరిగా స్పష్టమైన లక్ష్యాలు కాలపట్టిక రూపొందించి నిర్దిష్ట గడువులో పనులను పూర్తి చేసే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను వేగవంతం చేయాలని వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రతిరోజూ సమీక్షిస్తూ ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో సింగరేణి సంస్థ తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు చర్యలపై భట్టి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్‌సిసిఎల్ చైర్మన్ బుద్ధ ప్రకాష్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి బొగ్గు ఉత్పత్తి కొత్తగనుల అభివృద్ధి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఆధునిక సాంకేతికత వినియోగం ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్ కార్యాచరణ సంస్థ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్ అంకిత్ వైరా ఎంఎల్‌ఏ రామ్‌దాస్ నాయక్, ఎస్‌సిసిఎల్ డైరెక్టర్ గౌతం పోట్రు టిజిఎస్ జెన్‌కో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ జనరల్ మేనేజర్లు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం




ప్రజాపక్షం/చుంచుపల్లి: ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జీను నిరసిస్తూ మండలంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ తెలిపారు. శుక్రవారం చుంచుపల్లి హైస్కూల్ నందు బంద్ ఉద్దేశాన్ని వివరించారు. విద్యార్థుల హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు తదితర విద్యాసంస్థల వద్ద ఎన్ఎస్‌యూఐ నాయకులు బంద్ సహకరించాలని కోరగా విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించారని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, సమాన విద్యావకాశాలు, ఉపాధి కల్పన కోసం ఎన్ఎస్‌యూఐ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. బంద్‌లో ఉర్సు శివ, భానోత్ శ్రీధర్, తలారి మధు, కాటి సందీప్, షేక్ మోహి, షేక్ సమీర్, గుగులోత్ అశోక్, ఉబ్బపల్లి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం




ప్రజాపక్షం/వైరా: ఖమ్మం జిల్లా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పలు ప్రైవేటు, గవర్నమెంట్ విద్యా సంస్థలని బంద్ చేసి ఎన్ఎస్‌యుఐ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా ఎన్ఎస్‌యుఐ నాయకులు వేముల శ్రీనాథ్ కేంద్ర ప్రభుత్వం నీట్ యుజిపి 2026 పరీక్ష పత్రం లీకేజి పట్ల కేంద్ర ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ఖండించారు. అలాగే తక్షణమే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ నీట్ పేపర్ లీకేజిపై నిరసన తెలియజేస్తున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ, అమిత్‌షా ప్రతిపక్ష నాయకుడు పట్ల వ్యవహరించిన తీరుపై తీవ్రంగా ఖండిస్తున్నాం, అలాగనే 22లక్షల మంది దేశ విద్యార్థులు నీట్ పరీక్షలు వ్రాసి ఆ పేపర్ లీక్ కావడం వలన అందులో ముఖ్యంగా 21 మంది ఆత్మహత్య చేసుకొని చనిపోవడానికి కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ వైరా నియోజకవర్గ నాయకులు చాపలమడుగు జెన్నీ, బొల్లం నవీన్, పఠాన్ జాన్‌పాషా, వేముల కార్తిక్, మక్కల రఘు,వేముల చిన్ని, సాయి, పున్నారావు, అశోక్, ప్రేమ్ చక్రి, కారుణ్య పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ములకలపల్లి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్)జన్మదిన వేడుకలను ములకలపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాజీ మండల అధ్యక్షుడు మొరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మొరంపూడి అప్పారావు మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. బీఆర్ఎస్ 3.0లోడింగ్...మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు, కేటీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి

**- గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి**



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామంలో అర్హులైన లబ్దిదారులకే రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్, సిపిఎం పార్టీ నాయకులు శనివారం నిరసన చేపట్టారు. ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి, రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గాలకే బాధ్యతలు అప్పగించాలని నినదించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పంచాయతీల ద్వారా ఇండ్లు అందించేలా బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలోత్ హరి, పార్టీ నాయకులు వెంకటరమణ, పొన్నం మురళి, షేక్ సైదులు, ధర్మపురి నాగబ్రహ్మాచారి, కొనకటి సుధాకర్‌రెడ్డి, అద్దంకి లాలు, జిల్లెల్ల వెంకటేశ్వర్లు, షేక్ దావుద్, జిల్లెల్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/జూలూరుపాడు: భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మూడు చిట్టి బాబు, గుండెపుడి వైస్ ప్రెసిడెంట్ బాధావత్ నరేష్, సొసైటీ డైరెక్టర్ రెడ్డి బోయిన రాము, బేతాళ పాడు ఉపసర్పంచ్ అశోక్, మహేష్, చందర్, పోగుల నాగభూషణం, ఇల్లంగి తిరుపతి, లేళ్ళ సీతయ్య, ధర్మరాజుల నరసింహారావు, మార్కాపూర్ నరసింహారావు, చెంగల నరసింహారావు, పురస్థపురపు రామకృష్ణ, దొడ్డ చలపతిరావు, బండారి వెంకయ్య, హాజావత్ సూర్య బాబు, ఎస్కె బాబీ, రాయపాటి వెంకటేశ్వర్లు, ఎల్లంకి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన దుండగులు



ప్రజాపక్షం/జూలూరుపాడు: అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ప్రవేశించిన దుండగులు నిద్రలో ఉన్న మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు తెంచుకొని పారిపోయిన సంఘటన జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు కొత్తగా నిర్మిస్తున్న కిటికీల మెస్ డోర్లు కట్ చేసి ఇంట్లోకి ప్రవేశించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బచ్చల సుకన్య తన భర్త వంశీ, పిల్లలతో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా ఆమె మెడలో ఉన్న బంగారం, పుస్తెల తాడును కట్ చేసి పారిపోతుండగా ఉలిక్కిపడిలేచి కేకలు వేయడంతో ద్విచక్ర వాహనంపై దుండగులు పారిపోయారు. రెండు తులాల పుస్తెలతాడు విలువ మూడు లక్షల రూపాయలు ఉంటదని బాధితురాలు తెలిపారు. జూలూరుపాడు ఎస్సై జీనత్ కుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మీడియాపై దురుసుగా ప్రవర్తించిన బిటిపిఎస్ అధికారి



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరులోని బీటీపీఎస్ డీఏవీ స్కూల్ ప్రారంభోత్సవం కవరేజ్‌కు వెళ్లిన మీడియా ప్రతినిధులను టీఎస్‌జెన్‌కో సివిల్ అధికారి అజయ్ బయటకు వెళ్లాలని దురుసుగా ఆదేశించిన ఘటన వివాదానికి దారితీసింది. అదే సమయంలో అక్కడికి వచ్చిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఇతర అధికారులను కూడా తొలుత గుర్తించకుండా బయటకు పంపించారు. అనంతరం వారు జిల్లా అధికారులు అని తెలుసుకున్న తర్వాత లోపలికి అనుమతించారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో మీడియా, జిల్లా అధికారులతో వ్యవహరించే తీరుపై టీఎస్‌జెన్‌కో అధికారులు స్పష్టత ఇవ్వాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు.

# లారీ ఢీకొని టెక్నీషియన్ మృతి



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : లారీ ఢీకొని ఓ టెక్నీషియన్ అత్యంత దారుణంగా మృతి చెందిన సంఘటన ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చింతకాని మండలం నామవరం గ్రామానికి చెందిన గోపినాథ్(25) వరంగల్‌క్రాస్‌రోడ్ సమీపంలోని బైపాస్‌రోడ్‌లో గల అశోక్ లైలాండ్ షోరూంలో టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. ప్రతిరోజులాగానే ఇంటి వద్ద నుంచి ఉదయం 8గంటల సమయంలో ఇక్కడికి తన మోటార్‌సైకిల్‌పై పని కోసం వస్తున్నాడు. మార్గం మధ్యలోని క్రాస్‌రోడ్‌లో టర్నింగ్ తీసుకుంటుండగా నాయుడుపేట బైపాస్ నుంచి వస్తున్న లారీ అతివేగంగా నడుపుకుంటూ వచ్చి బైక్ వెనక భాగంలో ఢీకొట్టాడు. దీంతో కిందపడిన యువకుడిపై నుంచి టైర్లు వెళ్లడంతో నడుము భాగం టైర్ల కింద, పై భాగం రోడ్డుపై పడి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై తమ్ముడు సుమంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ ముష్క రాజు తెలిపారు.

# 31వ వార్డులో నూతన బోరు ఏర్పాటు

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డులో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నూతన బోరును శనివారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఊరడి హైమావతిసుదర్శన్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అలాగే బోర్లు ఏర్పాటుకు కృషి చేసిన చైర్‌పర్సన్, కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పొన్నెకంటి అనీష్, మల్సూర్, ఏపూరి శ్రీహరి, ఏపూరి కృష్ణ, ఏపూరి నాగయ్య, బొడ్డు వీరభద్రం, బొడ్డు వెంకటేష్, ఏపూరి ప్రతాప్, ఏపూరి గోపి, ఏపూరి చిన్న గోపి, మామిడాల పవన్, ఆరెంపుల నరేష్, యమునాకర్, మామిడాల కిరణ్, రాయల వీరభద్రం, కోయల యాకయ్య, లాలు ప్రసాద్, నారపాటి నాగరాజు, డీజే బాలు, నారపాటి మురళి, పొన్నెకంటి మనోహర్, వేర్పుల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 77 శాతం ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ పూర్తి

ప్రజాపక్షం/చుంచుపల్లి: చుంచుపల్లి మండలంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా 77 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని మండల తహశీల్దార్ నాగరాజు తెలిపారు. శుక్రవారం రుద్రంపూర్ ప్రాంతంలో 219, 220, 221, 222, 223, 224, 225 పోలింగ్ బూత్‌లను ఆయన వరుసగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలు నిర్వహిస్తున్న డిజిటలైజేషన్ ప్రక్రియ, ఎన్యూమరేషన్ ఫారాల నమోదు, పత్రాల పరిశీలన తదితర అంశాలను సమీక్షించారు. ప్రతి అర్హ ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని బీఎల్‌ఓలకు సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# రెడ్డిగూడెం ఎన్నెస్పి కాలువను పరిశీలించిన భట్టి





ప్రజాపక్షం/ తల్లాడ : ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎన్నెస్పి కాలువను (నాగార్జున సాగర్ ప్రాజెక్టు) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం, తాగునీటి వసతులు, అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, రెడ్డిగూడెం గ్రామ ప్రజలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సిరిపురం మేజర్ కాల్వ పనులు వేగవంతం చేయాలి

**-గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం**
**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



ప్రజాపక్షం/ఏన్కూరు : సిరిపురం మేజర్ కాల్వ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఏన్కూరు మేజర్ కాల్వ నుంచి సిరిపురం మేజర్ కాల్వకు జరుగుతున్న పనులను వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా రైతాంగం సస్యశ్యామలం కానుందని, జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో ఖమ్మం సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్, లేళ్ల వెంకటరెడ్డి, బాలాజీ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, కొప్పుల ప్రభావతిరెడ్డి, తంబళ్ల సామేలు, మేడ ధర్మారావు, మొగిలి నాగరాజు, భూక్య లాలు నాయక్, ఈపూరి సైదులు, పంతగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ

**-అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఎల్‌నినో దృష్ట్యా జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల అవగాహనపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామం వారీగా తాగునీటి సరఫరాపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. గ్రామాలు మిషన్ భగీరథ నీటిపై ఆధారపడేవి, స్థానిక వనరుల లభ్యతపై స్పష్టంగా స్టడీ చేయాలన్నారు. ఏఏ వనరులని వాడుకోవచ్చు, ఏఏ వనరులను రీ జనరేట్ చేసుకోవచ్చో చూడాలన్నారు. గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులతో అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి ఎల్‌నినో పరిస్థితులను వివరించాలన్నారు. వర్షాలు తక్కువగా ఉన్నందున నీటి పొదుపుపై అవగాహన కల్పించి తాగునీటికి మొదటి ప్రాధాన్యతనివ్వాలన్నారు. నీటి వనరులలో నీరు వృధా, మళ్లింపు జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలన్నారు. వచ్చే జున్, జులై వరకు దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, వివో భవనాల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఫామ్ పాండ్‌ల గుర్తింపు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ ఇరిగేషన్ ఎం. వెంకటేశ్వర్లు, ఎస్ఈ మిషన్ భగీరథ శేఖర్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసచారి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, అధికారులు పాల్గొన్నారు.




## నర్సరీలకే పరిమితం

ప్రజాపక్షం/కల్లూరుః కల్లూరు మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో నర్సరీలలో వర్షాభావ పరిస్థితుల వలన మొక్కలు నర్సరీలకే పరిమితమయ్యాయి. మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో 23 నర్సరీలలో పెరుగుతున్న మొక్కలు 69000 కొత్తవి కాగా పాత మొక్కలు 1 ,5000 మొక్కలు నరసరీలకే పరిమితమై ఉన్నవి. వర్షాభావ పరిస్థితుల వలన తరుణం దాటి ఉండటం నర్సరీలకే పరిమితమయ్యాయి. మండల పరిధిలోని తాళ్లూరు, తెలగవరం మర్లపాడు, చెన్నూరు, లింగాల ,ఎర్రబోయినపల్లి, చంద్రుపట్ల, రఘునాథ్ గూడెం, లక్ష్మీపురం ,బత్తులపల్లి, పేరువంచ ,తదితర గ్రామాలలో ఎల్ నినో ప్రభావంతో ఆలస్యం అవుతున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో హేమమాలిని లు తెలుపుతున్నారు. కొన్ని గ్రామాలలో నాటేందుకు గుంతలు తీసి ఉండగా వర్షాలు రానందున మొక్కలు సిద్ధంగా ఉంచిన కూడా వర్షాభావ పరిస్థితులలో వేయలేకపోతున్నామని అధికారులు పేర్కొంటున్నారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలలకు పెరుగుతున్న ఆదరణ



ప్రజాపక్షం/కల్లూరుః మండల పరిధిలోని ఆరు పాఠశాలల్లో గత కొద్ది రోజుల క్రితం ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్టక్టర్ ఆయా లు ఆధ్వర్యంలో పాఠశాలలు ప్రారంభించారు. ఈ పాఠశాలలో నాలుగైదు సంవత్సరాలు వారు ఈ పాఠశాలల్లో కింది స్థాయి బోధన చేసేందుకు ప్రభుత్వం ఈ పాఠశాలలను ప్రారంభించారు. మొదటిగా ఈ పాఠశాలల్లో ఐదు పది 13 వరకు విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. క్రమేపి ఈ నెల చివరికల్లా 20 విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఇన్స్టక్టర్ తిరుమల శెట్టి శ్రీదేవి,ఆయా కొంగల లక్ష్మి లు తెలుపుతున్నారు. ప్రతిరోజు చిన్న పిల్లల ఉన్న గృహాలకు ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థుల సంఖ్యను పెంచుతున్నామని వారు తెలుపుతున్నారు. క్రమేపి సంఖ్య పెరుగుతుందని వివరించారు .పాఠశాల గదిలో విశాలమైన వాతావరణంతో ఫ్యాన్లు, విద్యుత్ సౌకర్యం తోపాటు ఆటపాటలు విద్యాబోధన చేస్తున్నామని వారు పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్య క్రమేపి పెరుగుతుందని వివరించారు. మర్లపాడు, తోపాటు కొత్త బోడి మల్లె, అంబేద్కర్ నగర్, నారాయణపురం, చిన్న కోరుకొండి, కల్లూరు లలో ఈ ఫ్రీ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతూ ఆదరణ పెరుగుతుందని వారు వివరించారు. మండల విద్యాశాఖ అధికారి పొదిల పద్మ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణలు ప్రతిరోజు జరుగుతాయని పేర్కొన్నారు.

# సీతారామను సత్వరం పూర్తి చేయండి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం**



ప్రజాపక్షం/కొణిజర్ల : సీతారామ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించి సత్వరం పూర్తిచేయాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతురావు అన్నారు. మండల పరిధిలోని తనికెళ్లలోగల నాగార్జునసాగర్ కుడి ఎడమ కాలువల గేట్లు వద్ద ప్రత్యామ్నాయమార్గంలో వస్తున్న గోదావరి జలాలను పరిశీలించారు. సీతారామప్రాజెక్టు కు అరకొరగా నిధలు మంజూరు చేసి పనిపూర్తి కాకపోవటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యవసాయసాగుకు అవకాశాలు ఉన్నా గోదావరి జలాలను అందించకపోవడం చాలా దురదృష్టకరమని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారామప్రాజెక్టును పూర్తిచేసి గోదావరి జలాలను జిల్లాకు సంపూర్ణంగా అందించాలని అన్నారు. గోదావరి జలాలు జిల్లా వ్యవసాయానికి అందించటంలో నిర్లక్ష్యం చేయడం సరైందికాదని అన్నారు. కరువునేపథ్యంలో తాగునీటి సమస్యరాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్ర బాబు, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, పివిరావు, స్వర్ణ రమేష్, పెదమళ్ల రత్తమయ్య, యాసా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలి



ప్రజాపక్షం/వైరాః వైరా మున్సిలిటీ పరిధిలోని 9వ వార్డులో రిలయన్స్ ట్రెండ్స్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కేఫ్ డిలైట్ హోటల్‌ను వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ శుభారంభం చేశారు. రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హోటల్‌ను ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కేఫ్ డిలైట్ హోటల్ ప్రారంభం సందర్భంగా స్థానిక స్నేహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి రమేష్, బొల్లినేని రామారావు, తూము కోటేశ్వరరావు, బోడేపూడి శివయ్య, డిలీట్ హోం కేఫ్ నిర్వాహకులు శీలం రాజకుమార్ పాల్గొన్నారు.

# స్వచ్ఛ మధిర నిర్మాణానికి సహకరించండి



ప్రజాపక్షమ/మధిరః స్వచ్ఛమైన, పరిశుభ్రమైన మధిర పట్టణ నిర్మాణమే లక్ష్యంగా మధిర మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 18వ డివిజన్‌ను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి స్వచ్ఛ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధనికుమార్, మున్సిపల్ కమీషనర్ శామ్యూ ల్ బెనెడిక్ట్ ఇజ్రాయెల్ పాల్ పాల్గొని డివిజన్ మహిళలకు తడి చెత్త, పొడి చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ అధ్యక్షుడు షేక్ జహంగీర్, బాహట శ్రీనివాస రాజు, మిరియాల కాశీవిశ్వేశ్వరరావు, కూరపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ జన్మదిన వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/వైరాః వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ జన్మదిన వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏదునూరి సీతారాములు మాట్లాడుతూ ఈ నెల25న వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మమార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, పమ్మి అశోక్, మచ్చా వెంకటేశ్వరరావు(బుజ్జి), ఫణితి శ్రీనివాసరావు, వీరంశెట్టి సీతారాములు, పాలేటి నర్సింహారావు, పెద్దప్రోలు లక్ష్మయ్య, జాలాది రామకృష్ణ, ఏదునూరి శ్రీను(బుజ్జి), పూర్ణ, కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రైతులు



ప్రజాపక్షం/సత్తుపల్లిః మండల పరిధిలోని పాకలగూడెం గ్రామపంచాయతీ, సత్యనారాయణపురం గ్రామంలో గల వెనుకకుంట చెరువు ఆంధ్ర వాసుల కబంధహస్తాల్లో చిక్కుకుందని సత్తుపల్లి పర్యటనకు వచ్చిన కలెక్టర్ దివాకర్ టిఎస్ కు సర్పంచ్, ఉప సర్పంచ్, ధారావత్ సునీత కృష్ణ, చిన్నంశెట్టి మాధవరావుల ఆధ్వర్యంలో రైతులు ఆక్రమణకు గురైన చెరువుపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో గుమ్మళ్ళ అప్పారావు, మలిశెట్టి శ్రీనివాసరావు, పటాన్ హుస్సేన్ ఖాన్, పటాన్ గఫూర్ ఖాన్ తదితరులున్నారు.